నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 22, అక్టోబర్ 2023 పేజీలు: 04




# పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## 'గడపగడపకు కాంగ్రెస్-పల్లెపల్లెకు ఝాన్సమ్మ' కార్యక్రమంలో ఝాన్సీ రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 21:

పోలేపల్లిలో గడపగడపకు కాంగ్రెస్-పల్లెపల్లెకు ఝాన్సమ్మ కార్యక్రమంలో భాగంగా బతుకమ్మలతో, బోనాలతో ఘన స్వాగతం పలికిన గ్రామం మహిళలు. గ్రామంలో ప్రతిష్టించిన దుర్గ మత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి సభలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఊసరవెల్లి మిగతా 2లో..





# తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా



- మళ్ళీ ముఖ్యమంత్రి కేసీఆరే..!
- ఎన్ని సర్వేలు చెప్పినా నమ్మొద్దు!
- గతానికి మించి నా మెజార్టీ..
- కాంగ్రెస్ వస్తే మళ్లీ అష్టకష్టాలు తప్పవు..
- ఇప్పటికీ కాంగ్రెస్‌లో అభ్యర్థులే లేరు
- ప్రజలు తిరస్కరించి, బీఆర్ఎస్ వదిలేసిన వారికే టిక్కెట్లు..
- అక్కడక్కడ అసంతృప్తి మాట నిజమే
- తల్లిదండ్రులకు శోకం మిగల్చవద్దనే ఫ్రీ డ్రైవింగ్ లైసెన్సులు
- ప్రజలు మరోసారి ఆశీర్వదించండి
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

2లో..

## ఈనెల 26న అచ్చంపేటకు

# సీఎం కేసీఆర్

- ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా ప్రజా ఆశీర్వాద సభ
- సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృతంగా వివరించాలి
- మతాల పేరుతో విడగొడుతున్న కాంగ్రెస్
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 21:

ఈ నెల 26న తెలంగాణ టీఆర్ఎస్ అధినేత సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అచ్చంపేట లో జరగబోయే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు రానున్నారని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో శనివారం తన నివాసంలో ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. మిగతా 2లో..



## ఎల్‌బీ నగర్ నియోజకవర్గ మీడియా సమన్వయకర్తగా

# చామకూర శ్యాంసుందర్ రెడ్డి

హైదరబాద్ (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 21:



మాన్సూరాబాద్ డివిజన్లో ఉన్న భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాల యంలో బిజెపి అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి చేతుల మీదుగా ఎల్బీనగర్ నియోజకవర్గ మీడియా సమన్వయకర్తగా చామకూర శ్యాంసుందర్ రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై రాబో యే అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ పటిష్ఠం కోసం, ఎల్బీనగర్లో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ప్రజలకు వివరించి తనదైన శైలితో బిజెపి పార్టీని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.

# పాలకుర్తి గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం





(మొదటిపేజీ తరువాయి..)

దయాకర్ రావు తరిమికొట్టేందుకు ప్రజలందరూ నడుంబిగించాలి. పేదలకు భూములు ఇవ్వాలన్న, ఇండ్లు కట్టించలన్న, మన పొలాల కు నీళ్ళు రావాలన్న, మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్న, పరిశ్రమలు ఏర్పాటు జరగాలన్న రావాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమే తొమ్మిది సం వత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారు, తెలంగాణ రాష్ట్ర మెచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి.. తొమ్మిది సంవత్సరాల చేయని అభివృద్ధి, ఐదు సంవత్స రాలు చేసి చూపిస్తాం దళిత బందు ఇయ్యలే, బీసీ బందు ఇయ్యలే, గిరిజన బందు ఇయ్యలే, డబల్ బెడ్ రూమ్ ఇయ్యలే, గృహలక్ష్మి ఇయ్యలే, అన్నీ బంద్ చేసిన బీఆర్ఎస్ సర్కారును కూడా డిసెంబర్ 30 తేదీన బంద్ చేద్దాం. రాబోయే ఎన్నికల్లో 45 రోజులు మీరు నాకోసం కష్టపడండి, వచ్చే ఐదేళ్లు మీ అభివృద్ధి కోసం నేను కష్టపడతా.. నేను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత నాకు వచ్చే జీతాన్ని కూడా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసమే ఉపయోగిస్తాను. రాబోయే ఎన్నికల్లో ఈ దగా దయాకర్ రావుని తరిమి కొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,



కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఒక సైనికులు లాగా పనిచేయాలి.

## ఈనెల 26న అచ్చంపేటకు సీఎం కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి..)

ఈనెల 26న. అచ్చంపేటలో నిర్వహించే సీఎం కేసీఆర్ అచ్చంపేట ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రైతులను, ప్రజలను కోరారు. ఈ బహిరంగ సభకు సుమారు లక్ష మందితో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిస్తామన్నారు. అన్ని రంగాలకు ఆకర్ష నిలయంగా అచ్చంపేట ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కెసిఆర్ రాకతో ప్రళయం, భూకంపం ఉండే విధంగా సభ నిర్వహించేందుకు పకడ్బందీ ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. మా వినయం, విధేయతనే మా గెలుపుకు దోహదపడుతుందన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అమ్రాబాద్ మండలం లక్ష్మాపూర్ తండాలో నాపై దాడి కావాలని జరిపించారన్నారు. అచ్చంపేట నియోజకవర్గం లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతూ దీటుగా ఎదుర్కొని 10వేల మెజారిటీతో గెలుపొందానని ధీమా వ్యక్తం చేశాడు. ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో 50 వేల మెజారిటీతో గెలవబోతున్నట్లు ధీమా వ్యక్త పరిచారు. అచ్చంపేట ప్రాంతానికి కావలసిన పలు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సభా వేదిక వద్దకు సీఎం దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారం చూస్తుంటే కారు జోరుకు ప్రతిపక్షల దిమ్మతిరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమ ప్రధాన దయంగా బిఆర్ఎస్ పార్టీ ముందుకు వెళ్తుంటే ప్రతిపక్షాలు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నాయనీ మండిపడ్డారు. నా పార్టీ శ్రేణులు కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నా.. ప్రతిపక్షాలు చేసే ప్రచారం అంతా ప్రజలను రెచ్చగొట్టేందుకే చేస్తున్నాయని వారిని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఇంట్లో కూర్చుని నోట్లు లెక్కబెడుతూ ఓటర్లను కొనుగోలు చేద్దామని చూస్తున్నారని విమర్శించారు. గడిచిన తొమ్మిది ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు అందించిన ఘనత మా ప్రభుత్వానిదే అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రతి గ్రామం లో మన నాయకులు ప్రజలకు వివరించాలన్నారు. మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి విభజించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని ఆయన విమర్శించారు. సంక్షేమ పథకాలే రాష్ట్రంలో, నియోజకవర్గంలో హ్యాట్రిక్స్ సాధించి గులాబీ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, బల్మూర్ ఎంపీపీ వేనేపల్లి అరుణ, నాయకులు అమీనోద్దీన్, లోక్యానాయక్, లాలుయాదవ్, వరుణ్, నారాయణ, ప్రతాప్ రెడ్డి, తిరుపతి యాదవ్, రేవళ్లి ఉస్సేన్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా..



**తొర్రూర్,నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 21:** తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం. మళ్ళీ అధికారం కేసిఆర్ దే 40 ఏళ్ల నా రాజకీయ అనుభవంతో చెబుతున్న. ఎవరు ఏ సర్వేలు చెప్పినా నమ్మొద్దు.. గతానికి మించి పాలకుర్తిలో నా మెజారిటీ వస్తుంది. అని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హైదరాబాద్ లో స్థిర పడిన పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన డ్రైవింగ్ స్కూల్ వాహనదారుల ర్యాలీ ని పాలకుర్తి లో ప్రారంభించి, తొర్రూర్ లో జరిగిన ర్యాలీలో పాల్గొని, ఆత్మీయ సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా మాట్లాడారు.కొందరు సర్వేల పేరుతో ప్రజలను తప్పుడు సమాచారంతో తప్పు దోవ పట్టిస్తున్నారు అవన్నీ నమ్మకండి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం సంపూర్ణ మెజార్టీ వస్తుంది 80 సీట్లకు తగ్గకుండా గెలుస్తాం మళ్లీ కేసిఆర్ సీఎం అవుతున్నారు.. రాసి పెట్టుకోండి అంటూ మంత్రి చెప్పారు.ఇంత ప్రజా రంజక పాలన గతంలో ఎన్నడూ లేదు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసిన ఘనత సీఎం కేసిఆర్ ది అన్నారు. అక్కడక్కడ అసంతృప్తి ఉన్న మాట నిజమే ఒక్క రోజులోనే అన్ని సమస్యలు తీరవు. అందర్నీ సంతృప్తి పరచడం ఏ ఒక్కరి నుంచి కాదు. అయినా, సీఎం కేసిఆర్ లాగా గతంలో ఎవరూ పరిపాలన చేయలేదు. కచ్చితంగా ప్రజలు బీఅర్ఎస్ వైపే ఉన్నారు.. అని అన్నారు.

**కాంగ్రెస్ వస్తే మళ్లీ అష్ట కష్టాలు..:** కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కష్టాలు తప్పవని పాత రోజులు వచ్చి ప్రజలు హరి గోస పడతారని మంత్రి తెలిపారు. కరెంటు కోతలు ఆకలి చావులు రైతుల కష్టాలు ప్రజల ఇబ్బందులు ఇవన్నీ మళ్లీ మనం చూడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే లేరు అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ మొదటి జాబితాలు చూస్తే ప్రజలు తిరస్కరించిన బీఆర్ఎస్ పార్టీ వదిలేసిన వాళ్లకే వాళ్లు టికెట్లు ఇచ్చి న సంగతిని మంత్రి గుర్తు చేశారు. అలాంటి వాళ్లను ప్రజలు పట్టించుకోరని వాళ్ళు గెలిచేది లేదు చేసేది లేదు అని మంత్రి అన్నారు.పాలకుర్తి లో నాదే హవా!



పాలకుర్తి నియోజకవర్గంలో తన గెలుపు ఖాయమని పైగా గతంలో వచ్చిన 50 వేల పైచిలుకు మెజార్టీని మించి ఈసారి మెజార్టీ వస్తుందని మంత్రి అన్నారు. రాజకీయ నేత గానే కాదు, ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా అనేక సేవలు అందించాను.అనేక కార్యక్రమాలు చేపట్టాను. ఉచిత ఉపాధి శిక్షణ కుట్టు శిక్షణ కుట్టు మిషన్ల పంపిణీ డ్రైవింగ్ లైసెన్స్ జారీ ఉపాధి హామీ కూలీలకు టిఫిన్ బాక్సులు వాటర్ బాటిల్స్ వంటి వెన్ను పంపిణీ చేశామని మంత్రి అన్నారు. తల్లి దండ్రులకు శోకం మిగల్చవద్దనే.. ఉచిత డ్రైవింగ్ లైసెన్సు లు ఇప్పిస్తున్నామని, తన కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన కోట్లాది రూపాయల విరాళాల ద్వారా ఇదంతా చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి ప్రభుత్వపరంగా ఎర్రబెల్లి ట్రస్ట్ పరంగా నా పరంగా అందించిన సేవలను ప్రజలకు వివరించడం ద్వారా తన విజయానికి పార్టీ కార్యకర్తలు అహర్నిశలు పనిచేసే కష్టపడి తనను గెలిపించడానికి వీలుగా కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.ప్రజలు నన్ను ఆశీర్వదించాలి.



కాగా ప్రజలు తను చేసిన సేవలను గుర్తించి, తనను ఆశీర్వదించాలని మంత్రి విన్న వించారు.ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ సంబంధించిన యజమానులు, పలువురు వాహనదారులు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పలువురు ప్రజలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అభిమానులు అనేకమంది పాల్గొన్నారు.అంతకుముందు పాలకుర్తి లో, తొర్రూర్ లలో నిర్వహించిన వాహనాల ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది.. ఈ సందర్భంగా డ్రైవింగ్ స్కూల్స్ వాహనదారులు మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించి ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చెక్‌పోస్ట్ పాయింట్స్ వద్ద
# పటిష్ట నిఘా పెట్టాలి

- ఎన్నికల వేళ ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి
- మెజిస్ట్రేరియల్ పవర్స్ జిల్లా కలెక్టర్ పి.కుమార్



**అమ్రాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్ 21:**

చెక్‌పోస్టు పాయింట్స్ వద్ద ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పటిష్ట నిఘా పెట్టాలని, చెక్ పోస్ట్ ల వద్ద నిర్వహించే ఎక్సైజ్ ఫారెస్ట్ పోలీస్ వ్యవసాయ శాఖల అధికారులకు మెజిస్టేరియల్ పవర్స్ ను ఇవ్వడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూరు మృగవాని వద్ద అంతరాష్ట్ర చెక్‌పోస్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మాట్లాడుతూ..... సరిహద్దుల్లో ప్రతీ వాహనాన్ని తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. చెక్‌పోస్టుల దగ్గర ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జిల్లా ఎన్నికల అధికారికి లింగ్ ఉంటుందన్నారు, అదే విధంగా వీటిని ఎన్నికల కమిషన్ కూడా ఎప్పటికప్పుడు వీక్షిస్తుందని తెలిపారు. అంతరాష్ట్ర చెక్ పోస్ట్‌ల వద్ద శనివారం రోజు రూ.69వేల 500 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు, తనిఖీ చేస్తున్నట్లు చెక్ పోస్ట్ అధికారిని ముంతాజ్ బేగం కలెక్టర్‌కు తెలిపారు. చెక్ పోస్ట్ ల వద్ద షిఫ్ట్ ల వారీగా పకడ్బందీగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 6 చెక్పోస్టుల ద్వారా నేటి వరకు రూ.1 కోటి 31లక్షలకు పైగా పట్టు పడడం జరిగిందని తెలిపారు. 2251 లీటర్ల మద్యన్ని, తదితర రకాల సామాగ్రులను సీజ్ చేయడం జరిగిందన్నారు. చెక్ పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. చెక్పోస్ట్ వద్ద రిజిస్టర్లు తనిఖీ సందర్భంగా అమలు చేసే అంశాలను నమోదు చేశారు.

ఇప్పటివరకు సీజైనా నగదుకు చెందిన వ్యక్తులు సరైన ఆధారాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి నర్సింగ్ రావు 8790990502 నెంబర్ ను సంప్రదించి గ్రీవెన్స్ అప్లై చేయాలన్నారు. అట్టి గ్రీవెన్స్ ను పరిశీలించి జిల్లా గ్రీవెన్స్ అధికారుల ద్వారా సరైన ఆధారాలు ఉన్న నగదు సంబంధిత యజమానులకు సీరియల్ నెంబర్ల ప్రకారం అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో సీజైన నగదు యజమానులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సూచించారు. అనంతరం అచ్చంపేట పట్టణంలో జేఎంజె పాఠశాలలో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూం, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం భద్రతను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్‌తో జిల్లా ఎస్పీ పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఏ ఒక్కరిని పరిసర ప్రాంతాలకు అనుమతించొద్దని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాలను కలెక్టర్ తిరిగి చూశారు. కలెక్టర్ వెంట అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్, అచ్చంపేట డిఎస్పి కృష్ణ కిషోర్, అచ్చంపేట సీఐ అనుదీప్, తాహసిల్దార్లు రెవెన్యూ, పోలీసు, అబ్కారి శాఖల అధికారులు పాల్గొన్నారు.





# కన్నుల పండుగ బతుకమ్మ వేడుకలు

**ఉమ్మడి మెదక్ ప్రతినిధి, భామిని రఘుపతి (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 21:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోని నంది కంది గ్రామంలో గ్రామ సర్పంచ్ కుందిన రాజు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాలలో చిన్నలు, పెద్దలు భక్తిశ్రద్ధలతో ఆటపాటలతో కోలాటాలు, దాండియాలు ఉత్సాహంతో చిందులు వేస్తూ బతుకమ్మ వేడుకల్లో పాలుపంచుకున్నారు. చిన్నారులు పెద్దలు గ్రామ ప్రజలందరూ ఆ బతుకమ్మ వేడుకలను అలరిస్తూ పాటలు పాడుతూ ఆ యొక్క అమ్మవారిని స్మరించుకుంటూ ఆనందంతో చిందులు వేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.



# కుడికిల్లలో బీఆర్ఎస్ హవా..

- ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీ
- ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో చేరికలు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 21:**

కొల్లాపూర్ నియోజకవర్గంలో రోజురోజుకు బిఆర్ఎస్ ఆవా కొనసాగిస్తూ, ప్రతిపక్షాలకు దిమ్మ తిరిగే విధంగా గులాబీ గూటికి ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వందలాదిగా చేరుతున్నారు. శనివారం కొల్లాపూర్ మండల పరిధిలోని కుడికిల్ల గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 నాయకులు ,కార్యకర్తలు కొల్లాపూర్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఎమ్మెల్యే ఆహ్వానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాలకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతమైన ప్రగతి సాధిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం గొప్పగా పాలిస్తున్నదని ఈ సందర్భంగా అన్నారు. బిఆర్ఎస్ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటా మన్నారు. అందరం కలిసికట్టుగా బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేయాలని, కొల్లాపూర్ ప్రాంత అభివృద్దే మన అందరి ధ్యేయం, లక్ష్యం అని..అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే బీరం పిలుపుని చ్చారు. కార్యక్రమంలో కుడికిల్ల గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అనిల్ కుమార్

**ఉమ్మడి మెదక్ ప్రతినిధి, భామిని రఘుపతి (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 21:**

సంగారెడ్డి జిల్లా పటన్ చెరు నియోజకవర్గ శాసన సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి, ప్రోపేషనల్ పోటో గ్రాపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శనివారం నూతనంగా ఎన్నిక కావడం జరిగింది. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ ఈ సందర్భంగా కొత్త కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. పోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి మెలిసి ఒకే తాటిపై ఒకరికొకరు అనునిత్యం ఐక్యమత్యంతో ఉండాలని, ఎలాంటి విభేదాలకు తలెత్తకుండా బాడీసభ్యులందరూ అసోసియేషన్కు నిర్ణయాలకు కట్టుబడి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరి సహకరించుకుంటూ ముందుకు తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. మా సంపూర్ణ మద్దత్తు సహకారం అందిస్తామని కమిటీ అధ్యక్షునికి భరోసా కల్పించారు.



## నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్

# మార్గదర్శకాలు పాటించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- డబ్బు, బంగారం సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలి
- ఎన్నికల సమయంలో సీజ్ చేసే నగదు, విచారణ తర్వాత విడుదల చేసే డబ్బు వివరాలు ప్రెస్‌కు అందించాలి
- ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి
- రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అవసరమైన అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో అందించాలి
- రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి





**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 21:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజని కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు, ఎం.సి.ఎం. సి., నగదు, బంగారం పట్టివేత, సి విజల్ యాప్, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించా లని, రాజకీయ పార్టీల, అభ్యర్థుల నుంచి వచ్చే ఫిర్యాదులకు తప్పనిసరిగా తీసుకున్న చర్యలపై లిఖిత పూర్వ క సమాధానం అందించాలని సూచించారు. ఎన్నికల ప్రచారం సంబంధించిసమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ యాప్ ద్వారా, ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను పరిశీలించి ఎం.సి. ఎం.సి. ధృవీకరించాలని, ప్రతి రోజూ ఎం.సి.ఎం.సి., సువిధ యాప్, అఫ్ లైన్ దరఖాస్తులపై ఎన్నికల అధికారి దృష్టి సారించాలని అన్నారు.

ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుంది అనే అంశాలను తెలియజేస్తూ, సంబంధిత అధికారి వివరాలు, రశీదు తప్పనిసరిగా అందించాలని అన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు 10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కు అప్పగించాలని, 10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదుపై వచ్చే అపీల్ లను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల సమయంలో మనం సీజ్ చేసే నగదు, బంగారం, మద్యం, ఇతర విలువైన అభరణాల గురించి మీడియాకు సమాచారం అందించాలని, అదే విధంగా సంబంధిత వ్యక్తులు చేసిన అప్పీల్ అనంతరం విడుదల చేసే నగదు వివరాలు సైతం ప్రెస్ కు అందించాలని, దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక నిర్ణిత నమూనాలో సమర్పించాలని అన్నారు.

ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనీఖీ వీడియో కెమేరాలో రికార్డు చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించే ఫిర్యాదులను సైతం దృష్టిలో ఉంచుకోవా లని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించు కోవాలని, సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు, అపోహలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై అధిక దృష్టి సారించి పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర బలగాలను విస్తృతంగా ఉపయోగించాలని, ప్రజలకు ధైర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్రం నుంచి వచ్చిన బలగాలకు ఎన్నికలు పూర్తి అయ్యేంతవరకు విధులు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, ఎం.సి.సి.నోడల్ అధికారి నర్మద, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి సుబ్బారావు, ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి ఖుర్షీద్, సమాచార టెక్నాలజీ నోడల్ అధికారి సురేష్, విజిలెన్స్ నోడల్ అధికారి కిరణ్, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ ప్రసన్నారాణి తహసీల్దార్ లు డి.టి లు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లోకి..

## స్వాగతం పలికిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూరు/పాలకుర్తి/పెద్ద వంగర (పాలకుర్తి నియోజకవర్గం), నేటి ఫోకస్‌న్యూస్-అక్టోబర్ 21:** పాలకుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్, బీఎస్పీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు బి అర్ ఎస్ పార్టీలో చేరారు. వాళ్లంతా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొని ఆ పార్టీలో చేరారు. వాళ్లకి మంత్రి స్వయంగా స్వాగతం పలికారు. ప్రస్తుత ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాల ని కోరారు. వాళ్లకు తగిన గుర్తింపు గౌరవం ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**తొర్రూరు మండలం గుర్తూరు నుంచి..:** తొర్రూరు మండలం గుర్తూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కక్కెర్ల శ్రీకాంత్, ఫరూక్ అలీ, కూరపాటి ఉమేష్, బొర్ర సాగర్, మారోజు వినోద్, కూరపాటి కమలాకర్, అక్కపెల్లి మహేష్, మల్లేష్, బీఎస్పీ గ్రామ పార్టీ అధ్యక్షుడు హెచ్చు సతీష్ ఉన్నారు.

**చర్లపాలెం నుండి..:** తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 1వార్డు సభ్యులు కర్ర మౌనిక - ప్రశాంత్ రెడ్డి, కర్ర శ్రీకాంత్ రెడ్డి తదితరులు బీఅర్‌ఎస్‌లో చేరారు.

**గోపాల గిరి నుండి..:** తొర్రూరు మండలం గోపాల గిరి గ్రామ మాజీ ఉప సర్పంచ్ ధర్మారపు ఉప్పలయ్య, ధర్మారపు నర్సయ్య, ఎనమాల అనిల్, ధర్మారపు మధు బీఅర్ఎస్ లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో చేరారు.

**పాలకుర్తి మండలం ఈరవెన్ను నుండి..:** పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన బొట్టు రఘుపతి, శకిలం ప్రభాకర్, కొడిశాల వనేష్, జానీ, రాజు, బండి రాజు, కోడి శంకర్, కొడిశాల సోమయ్య తదితరులు బీఅర్‌ఎస్‌లో చేరారు.

**పెద్దవంగర మండలం కొరిపల్లి నుంచి..:** పెద్ద వంగర మండలం కొరిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు బొట్టు మంచి ఆనంద్, చెన్నబోయిన రవి బి అర్ ఎస్ లో చేరగా, వారికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఉప్పర గూడెం నుండి..:** ఉప్పరగూడెం గ్రామానికి చెందిన పెద్ది కొమురయ్య, పెద్ది వెంకటయ్య, అనిల్, పాశం యాకయ్య, వెంకటేశం, ఎండీ రహీమ్ తదితరులు బి అర్ ఎస్ పార్టీలో చేరగా వారికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో ఆయా మండలాల, గ్రామాల స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధుల పాల్గొన్నారు.







